

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



శుక్రవారం, 09 ఫిబ్రవరి 2024

## వైసీపీ నాయకులకు తెలిసింది దోచుకోవడం... దాచుకోవడమే



* విశాఖ నగరం... చుట్టు పక్కల వందల కోట్ల విలువ చేసే భూములు దోచేశారు
* ప్రజలకు న్యాయం చేయలేని వైసీపీ ప్రభుత్వం ఉన్నా ఒకటే ఊడినా ఒకటే
* వైసీపీ వైరస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది
* కలసికట్టుగా పని చేస్తేనే వైరస్ ను అంతం చేయగలం
* పెందుర్తి నియోజకవర్గ నాయకుల సమావేశంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నాగబాబు

శతఘ్ని న్యూస్: 'వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత వలస పోతున్నారు. ఆడబిడ్డలకు రక్షణ లేకుండా పోయింది. సామాన్యుడి జీవితం చిందరవందరగా మారిపోయింది. ప్రభుత్వ పని తీరుపై ఎవరైనా ప్రశ్నిస్తే భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేస్తున్నారు. ఇలాంటి నిరంకుశత్వ ప్రభుత్వాన్ని గద్దె దించకపోతే మన బిడ్డలకు భవిష్యత్తు ఉండద'ని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ నాగబాబు గారు అన్నారు. ప్రజలకు న్యాయం చేయని ఇలాంటి ప్రభుత్వం ఉన్నా ఒక్కటే ఊడినా ఒక్కటేనని అన్నారు. ఉత్తరాంధ్ర పర్యటనలో ఉన్న శ్రీ నాగబాబు గారు గురువారం పెందుర్తి నియోజకవర్గ నాయకులు, జన సైనికులు, వీర మహిళలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శ్రీ నాగబాబు గారు మాట్లాడుతూ... "2020లో కరోనా వైరస్ ప్రపంచాన్ని గడగడలాడిస్తే... 2019లో ఆంధ్రాకు పట్టిన వైసీపీ వైరస్ రాష్ట్ర అభివృద్ధిని సర్వనాశనం చేసింది. వైసీపీ వైరస్ తరువాత వచ్చిన కరోనాకు వ్యాక్సిన్ కనుక్కొన్నాం. దాదాపు ఐదేళ్లుగా ఆ వైరస్ రాష్ట్ర ప్రజలను పట్టిపీడిస్తోంది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన– తెలుగుదేశం పార్టీల గెలుపే ఆ వైరస్ కు మందు.

* దోచుకోవడమే అజెండా

పెందుర్తి నియోజకవర్గం పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయి. దశాబ్దాలుగా పంచగ్రామాల భూ సమస్య వేధిస్తోంది. పరవాడ కాలుష్యం ప్రజలను పట్టిపీడిస్తోంది. ఎల్జీ పాలిమర్స్ బాధితులకు తగిన న్యాయం చేయలేకపోయారు. ఉత్తరాంధ్రలో 8 లక్షల ఎకరాలకు సాగునీరు, విశాఖ నగర తాగునీటి, పారిశ్రామిక అవసరాలు తీర్చే సుజల స్రవంతి పనులు నత్తనడనక సాగుతున్నాయి. ప్రభుత్వాలు, నాయకులు మనసుపెడితే ఎంతో కొంత చేయవచ్చు. కానీ ఎవరికి ఏమీ పట్టదు. గెలిచామా? సంపాదించుకున్నామా? అన్నట్లు ప్రవర్తిస్తున్నారు. కానీ మన పార్టీ అధినాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారి మనస్తత్వం అలాంటిది కాదు. జనసేన – తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే యుద్ధ ప్రాతిపదికన ఉత్తరాంధ్ర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం. వలసలు నిరోదించి యువతకు ఇక్కడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. ఉమ్మడి ప్రభుత్వంలో సరికొత్త మార్పును తీసుకొస్తాం. ఉత్తరాంధ్ర ప్రజల అమాయకత్వం, మంచితనాన్ని వాడుకొని నాయకులు, వారి కుటుంబాలు ఎదిగాయి తప్ప ... ఈ ప్రాంత అభివృద్ధి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలుగా దాటినా ఇప్పటికీ ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లిపోతున్నారంటే ఎంత దుర్మార్గమైన పాలన సాగిందో అర్థం చేసుకోవచ్చు. రాయలసీమ నుంచి వచ్చిన కొంతమంది ఫ్యాక్షనిస్టులు, రౌడీలు విశాఖ, దాని చుట్టుపక్కల వందల కోట్ల విలువ చేసే భూములను కబ్జా చేశారు. వాళ్ల ధన దాహానికి చాలా మంది బలైపోయారు. దళిత సామాజిక వర్గానికి చెందిన డా.సుధాకర్ గారు కరోనా సమయంలో మాస్క్ లు లేవని మాట్లాడినందుకు ... వేధించారు. ఆ వేదనతోనే మృతి చెందారు. చాలా మంది వైసీపీ నాయకులు అహంకారం తలకెక్కి నోటికి ఎంత మాటొస్తే అంత మాట మాట్లాడుతున్నారు. ప్రభ్యుత్వ, ప్రైవేటు అని తేడా లేకుండా కబ్జాలకు పాల్పడుతున్నారు. చివరకు సామాన్యుడిని కూడా వదలకుండా దోచుకుంటున్నారు. ఇలాంటి దోపిడీ ప్రభుత్వాన్ని ఎంత కాలం భరించాలి...?

* వీళ్ళు మంత్రులా?



మంత్రులు ఏం మాట్లాడుతున్నారో వారికే తెలియదు. ఆడబిడ్డ మీద అఘాయిత్యం జరిగితే తల్లి పెంపకం సరిగా లేదని ఒక మంత్రి మాట్లాడుతుంది. చదువు ఎక్కువైపోవడం వల్ల నిరుద్యోగం పెరిగిపోయిందని మరో మంత్రి సెలవిస్తారు. రోడ్లు కావాలా? సంక్షేమ పథకాలు కావాలా? అని ఇంకో మంత్రి డిమాండ్ చేస్తాడు. సంక్షేమ పథకాలు అమలు చేస్తే రోడ్లు వేయరా? ఏం మాట్లాడతారు వీళ్లు. ఇలాంటి వాళ్లను మళ్లీ ఎన్నుకుంటే వైసీపీ వైరస్ కు రాష్ట్రం బలవ్వకతప్పదు. ఆ వైరస్ ను నిర్మూలించడానికే జనసేన– తెలుగుదేశం పార్టీలు కలిసి వస్తున్నాయి. ప్రతి ఒక్కరం సైనికుల్లా పోరాడి వైరస్ ను అంతం చేద్దాం. ఏ స్థానం నుంచి ఎవరు పోటీ చేయాలి అన్నది శ్రీ పవన్ కళ్యాణ్ గారు, శ్రీ చంద్రబాబు నాయుడు గారు నిర్ణయిస్తారు. వాళ్లు ఎవరినైతే నిర్ణయిస్తారో వాళ్లను గెలిపించుకునే బాధ్యత మనది. అభిప్రాయభేదాలు పక్కన పెట్టి కలసికట్టుగా పని చేద్దాం. టీడీపీ పోటీ చేసిన చోట మనం... మనం పోటీ చేసిన స్థానాల్లో టీడీపీ వాళ్లు పరస్పరం సహకరించుకుంటే రాష్ట్రానికి పట్టిన వైరస్ ను తరిమికొట్టగలం. ఇప్పటం సభలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఏదైతే చెప్పారో వైసీపీ వ్యతిరేక ఓటు చీలనివ్వనని దానికి కట్టుబడే ఈ రోజు టీడీపీతో పొత్తు పెట్టుకున్నారు. బీజేపీ కూడా పొత్తులోకి వస్తుందనే నమ్మకం ఉంది. గత ఎన్నికల్లో తండ్రిని చూసి కొడుకును గెలిపించారు. ఇప్పుడు మీ బిడ్డల భవిష్యత్తును చూసి జనసేన– టీడీపీ ప్రభుత్వాన్ని గెలిపించాల"ని కోరారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు శ్రీ పంచకర్ల రమేష్ బాబు, ఉత్తరాంధ్ర రాజకీయ వ్యవహారాల ముఖ్య ప్రతినిధి శ్రీ సుందరపు వెంకట సతీష్, పార్టీ అధికార ప్రతినిధి శ్రీ సుందరపు విజయ్ కుమార్ తోపాటు నియోజకవర్గ నాయకులు, జన సైనికులు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

* విశాఖ సౌత్ నియోజకవర్గంలో పార్టీ కార్యాలయం ప్రారంభించిన శ్రీ నాగబాబు

విశాఖ దక్షిణ నియోజకవర్గంలో కార్పొరేటర్ శ్రీ మహ్మద్ సాధిక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ నూతన కార్యాలయాన్ని శ్రీ నాగబాబు గారు ప్రారంభించారు. ఇస్లాం మత పెద్దలు ప్రార్థనలు చేసిన అనంతరం శ్రీ నాగబాబు గారు పార్టీ నాయకులతో కలిసి కార్యాలయంలోకి అడుగుపెట్టారు. పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన శ్రీ నాగబాబు గారికి జనసేన శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. మేళతాళాలు, పూలవర్షంతో స్వాగతం పలికాయి.






## నా సేన కోసం నా వంతు కార్యవర్గ సభ్యునిగా వరికూటి సురేష్




శతఘ్ని న్యూస్: కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి నాగరాజు సోదరులు, జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ వ్యవస్థాపకులు మరియు శతఘ్ని న్యూస్ డైరెక్టర్ వరకూటి సురేష్ ను గురువారం జనసేన పార్టీ ప్రకటించిన నా సేన నా వంతు కార్యవర్గ కమిటీలో ఎన్ఆర్ఐ విభాగం నుంచి సభ్యునిగా నియమించారు, వరికూటి సురేష్ జర్మనీలో సాఫ్ట్వేర్ ఇంజినీరుగా పనిచేస్తూ జనసేన పార్టీ ఎన్నారై విభాగంలో పార్టీకి సంబందించిన అన్ని కార్యక్రమంలో ముందుండి చురుగ్గా పాల్గొంటూ, మరియు యూరప్ దేశంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు పర్యటనలో ముందుండి విజయవంతం చేశారు. అంతే కాకుండా రెండు నెలల క్రితం ఎన్నారై సభ్యులందరినీ ఐక్యం చేసి అధినేత పవన్ కళ్యాణ్ ని కలిసి భారీ మొత్తంలో పార్టీకి ఆర్థికంగా ఎన్నారైల ద్వారా ఫండ్ ఇవ్వడం జరిగింది. మరియు జనసేన గ్లోబల్ టీం ద్వారా ప్రపంచ నలుమూలల ఎన్నారై లను ఏకతాటి మీదకు తీసుకొచ్చేలా ఒక వేదికను ఏర్పరచి, జనసేన పార్టీని మరింత బలోపేతం చేస్తూ పార్టీకి విధేయులుగా ఉంటున్నారు. ఈ సందర్భంగా వరికూటి అభిమానులు, జనసేన కార్యకర్తలు అభినందనలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు.


# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 09 ఫిబ్రవరి 2024


# ముఖ్యమంత్రి తన ఆర్భాటాలకు కోట్లు ఖర్చు చేస్తారు... యలమంచిలిలో రెండున్నర కోట్లతో బ్రిడ్జ్ కట్టలేరా?



★ ప్రజల కడుపుకొట్టి సంపాదించిన సొమ్ముతో ప్రశాంతంగా ఎవరూ బతకలేరు

★ దశాబ్దాలు గడుస్తున్నా శారద నది గట్టుకు శాశ్వత చర్యలు తీసుకోలేదు

★ యలమంచిలి నియోజకవర్గ ఆత్మీయ సమావేశంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నాగబాబు

శతఘ్ని న్యూస్: 'ప్రచార ఆర్భాటాల కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ సర్కార్ వేల కోట్లు ఖర్చు చేస్తోంది. ముఖ్యమంత్రి గారు ఏకంగా తన ఇంట్లో కోట్లు ఖర్చు చేసి వెంకటేశ్వర స్వామి దేవాలయం సెట్ వేస్తారు. కానీ యలమంచిలి వాసుల చిరకాల వాంఛ అయిన ఫ్లై ఓవర్ పూర్తి చేయడానికి రూ.రెండున్నర కోట్లు నిధులు ఇవ్వడానికి వైసీపీ ప్రభుత్వానికి చేతులు రావడం లేద'ని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నాగబాబు గారు అన్నారు. దాదాపు 3 కిలోమీటర్ల పొడవుండే ఈ ఫ్లైఓవర్ పూర్తి చేస్తే 20 గ్రామాలకు లబ్ధి చేకూరుతుందని తెలిసినా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని స్పష్టం చేశారు. గురువారం యలమంచిలిలో నియోజకవర్గ నాయకులు, జనసైనికులు, వీరమహిళలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శ్రీ నాగబాబు గారు మాట్లాడుతూ "యలమంచిలి ఫ్లైఓవర్ పనులు ప్రారంభించి దాదాపు 13 ఏళ్లు కావస్తోన్నా ఇప్పటి వరకు బ్రిడ్జ్ మాత్రం పూర్తి కాలేదు. మరో రెండున్నర కోట్లు ఖర్చు చేస్తే బ్రిడ్జ్ పూర్తవుతుందని తెలిసినా వైసీపీ ప్రభుత్వం ఖర్చు చేయడం లేదు. కనీసం మా పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని అడిగినా పెద్ద మనసుతో రెండున్నర కోట్లు ఇచ్చి ఉండేవారు. స్థానిక ఎమ్మెల్యే కన్నబాబు రాజు ఎప్పుడు మత్తులో జోగుతూ జూదంలో బతుకుతుంటారని చెబుతున్నారు....ఆయన జూదం కోసం చేసిన ఖర్చు బ్రిడ్జ్ నిర్మాణానికి ఇస్తే ఈపాటికే పూర్తయ్యేది. ఎన్.ఏ.ఓ.బి. వల్ల నష్టపోయిన మత్స్యకారులను ఆదుకోలేకపోయారు. ప్రతి ఏటా శారద నదికి వరదలు రావడం రాంబిల్లి మండలంలోని పలు గ్రామాలు ముంపునకు గురవ్వడం, వేలాది ఎకరాలు పంట నీట మునగడం సర్వసాధారణం అయిపోయింది. ముంపు జరగకుండా శాశ్వత పరిష్కారం మాత్రం చూపించలేకపోయారు. బ్రాండిక్స్ కంపెనీలో 60 వేల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి 22 వేలే ఇచ్చారు. దీనిపై ఎవరు ప్రశ్నించలేకపోతున్నారు. రోడ్లకు మరమ్మతులు చేయకపోవడం వల్ల ఒక్క యలమంచిలి నియోజకవర్గంలోనే పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. చివరి నిమిషంలో నోటు ఇస్తే జనమే ఓట్లు వేస్తారనే భ్రమలో వైసీపీ ప్రభుత్వం ఉంది. మనందరం కళ్లు తెరిచి ఈ ప్రభుత్వాన్ని గద్దె దించకపోతే రాష్ట్రం అభివృద్ధి అంధకారంలోకి వెళ్లిపోతుంది.

*** సమస్యలపై మాట్లాడమంటే ... సినిమా వాళ్ల సంపాదనపై మాట్లాడతారు**

పార్లమెంట్ సభ్యులంటే ఎలా ఉండాలి..? స్థానిక సమస్యలపై పార్లమెంటులో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేయాలి. మన రాష్ట్రానికి రావాల్సిన నిధులపై కేంద్రంతో పోరాడాలి. అవన్నీ వదిలేసి వైసీపీ ఎంపీలు మాత్రం సినిమా వాళ్ల సంపాదన మీద, ఫోటోలు సరిగా రాకపోవడం మీద మాట్లాడతారు. తెలంగాణ, తమిళనాడు ఎంపీలకు ఉన్న పట్టుదల మన వాళ్లకు ఉండదు. యలమంచిలిలో సరైన ఆస్పత్రి లేదు. పెద్దాసుపత్రికి వెళ్లాలంటే దాదాపు రెండు గంటల సమయం పడుతుంది. ఇంతలో ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కోకొల్లలు. ఇలాంటి సంఘటనలు మరలా జరగకుండా చూడాలన్న స్పృహ వాళ్లకు లేదు.

*** వైసీపీలో ఉండే బఫూన్లు, జోకర్లు ఏ పార్టీలో లేరు**


వైసీపీలో ఉండే జోకర్లు, బఫూన్లు మరే పార్టీలో ఉండరు. రోడ్ల మీద డ్యాన్సులు వేయడం. అడ్డమైన కూతలు కూయడం. ఆడ, మగ తేడా లేకుండా బూతులు తిట్టడం. ఇతరుల జీవితాల్లో దూరి బురదజల్లడం.. ఇదే వాళ్ల పని. ముఖ్యమంత్రిని పాలనపరంగా విమర్శించినందుకు తోడబుట్టిన చెల్లి అని కూడా చూడకుండా షర్మిలను దుర్భాషలాడిన దుర్మార్గ ప్రభుత్వం ఇది. 2024లో వచ్చేది జనసేన– టీడీపీ ఉమ్మడి ప్రభుత్వమే" అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి, యలమంచిలి నియోజక వర్గం ఇంచార్జీ శ్రీ సుందరపు విజయ్ కుమార్, విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు శ్రీ పంచకర్ల రమేష్ బాబు, ఉత్తరాంధ్ర రాజకీయ వ్యవహారాల ముఖ్య ప్రతినిధి శ్రీ సుందరపు వెంకట సతీష్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో ఈ సమావేశానికి హాజరయ్యారు.

## పూతలపట్టులో జనసేనలో చేరికలు



శతఘ్ని న్యూస్: చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, ఐరాల మండలం, రత్నగిరి గ్రామంలో శీను, సెల్వ ఆధ్వర్యంలో మన ఊరు మనసేన కార్యక్రమం చేపట్టడం జరిగింది. జనసేన ధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు ఆశయాలకు ఆకర్షితులై సుమారు 20 కుటుంబాలు జనసేన పార్టీలో చేరడం జరిగింది. పవన్ కళ్యాణ్ ద్వారానే మారుమూల గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, ఎటువంటి కులమత బేధాలు లేకుండా ఆయన పరిపాలిస్తారని గ్రామస్తులు నమ్ముతున్నారు అని, ఆయనను ముఖ్యమంత్రి చేసుకుంటాం అని తెలియజేశారు. గ్రామస్తులు రామ్మూర్తి, కృష్ణయ్య, హరిబాబు, బుజ్జయ్య, మనోహర్, మణిరత్నం, ప్రభాకర్, రవి, జ్ఞానేశ్వర్, నాగేంద్ర, వేణు, శ్రీనివాసులు, రాజకుమార్, దేవరాజులు, ధన శేఖర్, మోతీష్, హిమాద్రి, దిలీప్ లు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు, జిల్లా ప్రధాన కార్యదర్శి తులసి ప్రసాద్ మండల అధ్యక్షులు పురుషోత్తం ఉపాధ్యక్షులు సానే నవీన్, శీను ప్రధాన కార్యదర్శులు తులసి బాబు, తమ్మిశెట్టి మోహన్ బాబు, రెడ్డప్పా, భాను ప్రకాష్ వీరిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో విజయ్, తులసి, శ్రీకాంత్ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ సభ్యులు బాలసౌరిని మర్యాదపూర్వకంగా కలిసిన



శతఘ్ని న్యూస్: కృష్ణా జిల్లా, అవనిగడ్డ నియోజకవర్గం, అవనిగడ్డ. గురువారం గుంటూరులో పార్లమెంటు సభ్యులు బాలసౌరిని మరియు వారి కుమారుడు అనుదీప్ లను జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వైఎస్ఆర్సిపి పార్టీకి రాజీనామా చేసి నాలుగో తేదీన జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరిన విషయం అందరికీ తెలిసిన విషయమే మంచి మనిషి మృదుస్వభావి ప్రజా సమస్యల పరిష్కారంలో ఎంతో చొరవ తీసుకుని ప్రజలకు అండగా ఉండే గొప్ప వ్యక్తి, జనసేన పార్టీలో చేరటం చాలా సంతోషకరమైన విషయం. దానిలో భాగంగా ఈరోజున ఆయన నివాసంలో స్వయంగా కలిసి జనసేన పార్టీలో చేరినందుకు శాలువాతో సత్కరించి, జనసేన పార్టీలోకి వచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. భవిష్యత్తులో జనసేన పార్టీకి అండగా ఉంటూ పార్టీని మరింత బలోపేతం చేసి, అలాగే అవనిగడ్డ నియోజకవర్గంలోని ప్రధాన సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అవనిగడ్డ నియోజకవర్గం తరపున ఆయన కోరడం జరిగింది. దానికి ఆయన స్పందించి తప్పకుండా అవనిగడ్డ నియోజకవర్గ ప్రజలకు,జనసేన పార్టీకి అండగా ఉంటూ నా వంతు సహకారం అందిస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధికారప్రతినిధి రాయపూడి వేణుగోపాల్ రావు, జనసేన పార్టీ అవనిగడ్డ టౌన్ ఉపాధ్యక్షులు ఆళ్ళమళ్ళ చందుబాబు, టౌన్ ప్రధాన కార్యదర్శి అన్నపరెడ్డి ఏసుబాబు కూడా కలిసి బాలసౌరికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## ఇళ్ళ పట్టాలు ఇచ్చారు గానీ జాగా ఎక్కడ.?



శతఘ్ని న్యూస్: పిఠాపురం, మోహన్ నగర్లో ముస్లింలకు వైశిపి ప్రభుత్వం పట్టాలు ఇచ్చి 3 ఏళ్లు గడిచాయి. ఇప్పటివరకు మాకు జాగా చూపలేదు అని బాధితులు వాపోతున్నారు. జనసేన–తెలుగుదేశం కలపి గురువారం పిఠాపురం మునస్పల్ కార్యాలయంలో కమిషనర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కమిషనర్ సానుకూలంగా స్పందించి రెండు మూడురోజులలో సమస్యకు పరిష్కారం చూపుతానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పిండి శ్రీను, టైల్స్ బాబీ, బుర్ర ప్రకాష్, కసిరెడ్డి నాగేశ్వరావు, పెద్దిరెడ్ల భీమేశ్వరావు, ఎం.సూరిబాబు, వినకొండ అమ్మాజీ, ముప్పన రత్నం, మేడిశెట్టి నాగమణి, పి.ఎస్.ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సి.ఐని మర్యాదపూర్వకంగా కలిసిన పోలవరం జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: పోలవరం, జీలుగుమిల్లి మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన టి.క్రాంతి కుమార్ ని గురువారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమణుగు రవి కుమార్, పోలవరం నియోజకవర్గం ఇంచార్జి చిర్రి బాలరాజు, మండల అధ్యక్షులు పసుపులేటి రాము సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసారు. మండలంలో ప్రస్తుత పరిస్థితుల గురించి వివరించారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
SRI TV
శుక్రవారం, 09 ఫిబ్రవరి 2024




# ధుల్హన్ పథకం ద్వారా ముస్లిం ఆడబిడ్డల పెళ్ళిళ్ళకి 1 లక్ష ఇస్తాం అని మాట ఇచ్చి మడమ తిప్పిన జగన్..!



శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలం, రామచంద్రాపురం పంచాయతీలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నిర్వహించిన నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా. పూలవర్షంతో మంగళ హారతులతో ఘన స్వాగతం పలికిన జనసైనికులు. పంచాయతీలో ప్రచారం నిర్వహించి ఉమ్మడి మినీ మానిఫెస్టోను ప్రజలకు వివరించడం జరిగింది. రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వం అవశ్యకతను వివరించడం జరిగింది. మరియు ప్రజలకు ఈ వైసీపీ ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మదుసుధన్ రెడ్డి చేస్తున్న అవినీతి, అక్రమాలను, దోపిడీలను వివరించడం జరిగింది. రానున్న ఎన్నికల్లో జనసేన ఉమ్మడి ప్రభుత్వంను ఆశీర్వదించాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగింది. ధుల్హన్ పథకం ద్వారా ముస్లిం ఆడబిడ్డల పెళ్ళిళ్ళకి 1 లక్ష ఇస్తాం అని మాట ఇచ్చి మడమ తిప్పాడని ముస్లిం మహిళలు తెలిపారు, పండగలకి ఇచ్చే తోఫా కూడా ఈ ప్రభుత్వంలో ఇవ్వలేదని తెలిపారు, గ్రామాల్లో త్రాగు నీరు లేదు, సి.సి.రోడ్లు లేవు, డ్రైనేజ్ కాలువలు లేవు, స్ట్రీట్ లైట్లు లేవని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని ప్రజలకి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఇంఛార్జి పేట చంద్రశేఖర్, నాయకులు తోట గణేష్, తేజ, దినేష్, రవి కుమార్ రెడ్డి, జ్యోతి రామ్, లక్ష్మి, రాజ్యలక్ష్మి, కవిత, శారద, హేమంత్ గౌడ్, పేట చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులను దారుణంగా వంచించిన రాష్ట్ర ప్రభుత్వం: పెంటేల బాలాజీ



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట, నిరుద్యోగుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆడుకుంటున్నదని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో –కన్వీనర్ పెంటేల బాలాజీ విమర్శించారు. గురువారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 50,000 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ ఉండగా, 6100 మాత్రమే రిలీజ్ చేయటం చాలా బాధాకరమని, ఈ విధంగా నిరుద్యోగులను వంచించిన ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో బుద్ది చెబుతారని పేర్కొన్నారు. ఎన్నికల వేళ మరోసారి నిరుద్యోగులను మోసం చేయడానికే ఈ నోటిఫికేషన్ డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజంగా నిరుద్యోగులపై జగన్ సర్కార్ కు ప్రేమ ఉంటే ఖాళీగా ఉన్న క 30వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పాదయాత్రలో, గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు.

## విశాఖ ఉమ్మడి జిల్లాలో జనసేన విజయం తథ్యం: డా.కందుల

శతఘ్ని న్యూస్: విశాఖ, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని పార్టీ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు కోరుకుంటున్నట్లు విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు పేర్కొన్నారు. గురువారం నియోజకవర్గంలో ఆయన సుడిగాలి పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా నేరుగా ప్రజలను కలుసుకొని వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం 32 వ వార్డు చెరువుగట్టు ప్రాంతానికి చెందిన పుష్పవతి జ్ఞానేశ్వరికి వెండి పట్టీలు, పట్టు బట్టలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ తెలియజేశారు ప్రస్తుతం పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రంలో పటిష్టంగా ఉందని అన్నారు. నగరం ప్రాంతాలలో కూడా పార్టీ నాయకత్వం బలంగా ఉందన్నారు. పార్టీ నాయకత్వం ఆదేశాలతో నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలను నిర్విరామంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతిరోజు నియోజకవర్గంలో పలు ప్రాంతాలను పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. తనకు చేపడుతున్న కార్యక్రమాలకు అన్ని విధాలుగా సహకరిస్తున్న పార్టీ నాయకత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జి.నారాయణరెడ్డి, శ్రీదేవి, జి.లక్ష్మి, హేమలత తదితరులు పాల్గొన్నారు.



## ముక్కా రాంబాబు తండ్రికి నివాళులర్పించిన బత్తుల




శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ మండలం, కణుపూరు గ్రామంలో కోరుకొండ మండల జనసేన పార్టీ కో–కన్వీనర్ ముక్కా రాంబాబు తండ్రి పెద్ద కర్మ కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ, జనసేన పార్టీ మహిళ సాధికార కమిటీ కో–ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి పాల్గొని నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి వెంట జనసేన పార్టీ సీనియర్ నాయకులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 43వ రోజుకి చేరిన రిలే నిరాహారదీక్ష


శతఘ్ని న్యూస్: ఇచ్ఛాపురం, బెంతో, ఒరియ, గిరిజనుల రిలే నిరాహారదీక్షలు 43వ రోజుకి చేరాయి. దీక్షలో ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. శిబిరంలో వారు మాట్లాడుతూ ఇచ్ఛాపురం నియోజకవర్గం అత్యంత వెనుకడినదని ఈ నియోజకవర్గంలో గల బెంతో ఒరియ గిరిజనులు అన్ని రంగాలలో అత్యంత వెనుకబాటుతనంతో పాటు జరుగుబాటుకి కూడా నోచుకోక ఎటువంటి ప్రభుత్వ పథకాలకు అర్హులుగా పొందకపోవడానికి కారణం కులధృవీకరణ పత్రాలు అకారణంగా రెవెన్యూ అధికారులు కొందరి స్వార్థరాజకీయ నాయకుల ఒత్తిడితో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆదేశాలు లేకుండా కులధ్రువ పత్రాలు నిలుపుదల చేయడం అని వ్యక్త పరిచారు. ఇక్కడ నిజమైన మా బెంతో ఒరియ గిరిజన పిల్లలు చదువులో నైపుణ్యం ఉన్నా కుల గుర్తింపు లేనందు వల్ల ఇబ్బంది పాలవుతున్నారు అని, ఉపాధి లేక ఉన్నత విద్యను చదివే అవకాశం లేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్ళి కూలి పని చేస్తున్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కును రాజకీయం చేయడం సరికాదని స్వతంత్రం వచ్చి 7దశాబ్దాలు అయినది అని కమిషన్ పేరిట కాలయాపన చేసి మా భవిష్యత్తుతో ఆడుకోవద్దని తమ పిల్లలు చాలా నష్ట పోయారని ఇకనైనా పాదయాత్రలో మానిక్యపురంలో ఇచ్చిన హామీ నిలబెట్టలని కులదృవ పత్రాలు పునరుద్దరణ చేసి శాశ్వత పరిష్కారంతో న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో దయానిధి బిసాయి,హెమసుందర్ బిసాయి, ఢిల్లీ దలయి, మోహన్ బిసాయి, దుదిస్టి సాహు, భిమ్మో సాహు, ఖేత్రో బిసాయి,నిరంజన్ సాహు, రాజు సాహు, ప్రభా బిసాయి, భిమ్మో దలై, సత్యన్నారాయణ, బృందావన్, జయసేన్, దుదిస్టి పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 09 ఫిబ్రవరి 2024


## అత్యంత నియమనిష్టలతో 4వ రోజు రాజశ్యామల యాగం



శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి, అత్యంత నియమనిష్టలతో రాజశ్యామల యాగం నాలుగు రోజులు పూర్తి చేసామని జనసేన సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు తెలిపారు. ఈ యాగంను అత్యంత ప్రతిష్టాత్మకంగా భక్తి శ్రద్ధలతో కపోతేశ్వర స్వామి దేవస్థానం నందు చేస్తున్నామన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గమే కాకుండా పక్క నియోజకవర్గాల నుండి కూడా జనసేన పవన్ కళ్యాణ్ అభిమానులు ఇక్కడికి చేరుకొని దేవుని ఆశీస్సులు పొందుతున్నారు. గురువారం ఉదయం నుంచి గోపూజ, గురు ప్రార్ధన, మండప పూజలు, చండి పారాయణం, రాజ్యశ్యామల జపం, రుద్రాభిషేకం రాజ్యశ్యామల హోమం, చండి హోమం, హరితి, మంత్రపుష్పం, చతుర్వేద స్వస్తి జరిగిందన్నారు. జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీల సంకీర్ణ ప్రభుత్వం అధికార మార్పిడి జరిగిందని, అప్పుడే పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అవ్వాలన్న మా ఆకాంక్ష నెరవేరుతుందన్నారు. శ్రీశతకుండాత్మక మహారుద్ర, శతసహస్ర మహాచండీసహిత, శ్రీరాజశ్యామల యాగం అత్యంత శక్తివంతమైందని, చాలా మంచి ఫలితాలను ఇస్తుందని నమ్మకంతోనే చేపట్టామన్నారు. ఈ యాగంలో సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. శుక్రవారం 9వ రోజు చివరి రోజు కావున అత్యంత ప్రతిష్టాత్మకంగా భారీగా యాగం జరుగుతుందన్నారు. తరువాత భారీ అన్నదాన కార్యక్రమం చేపడుతున్నామని బొర్రా తెలిపారు. చివరి రోజు రాజశ్యామల యాగంలో పాల్గొనేందుకు ఉమ్మడి గుంటూరు జిల్లా నుండి పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొంటారన్నారు.

## జగన్ రెడ్డి బటన్లు నొక్కడమే అభివృద్దా..? పెండ్యాల శ్రీలత



శతఘ్ని న్యూస్: అనంతపురం, జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ మహిళా కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా 25వ రోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని 26వ డివిజన్ హమాలీ కాలనీలో పర్యటించి మహిళలతో మమేకమయ్యి ఇంటింటికి తిరుగుతూ స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధికి దూరంచేసి బటన్లు నొక్కడమే అభివృద్ధి అనుకుంటున్నాడని ఈ విధానం వల్ల రాష్ట్రంలో ప్రతి వస్తువు ధర పెరిగి రాష్ట్రంలో ద్రవ్యోల్బణ పరిస్థితులు ఏర్పడి మధ్యతరగతి ప్రజలు బ్రతుకులు వెళ్ళదీసేదే చాలా కష్టంగా ఉందని, అది కాకుండా జగన్ రెడ్డి నొక్కే బటన్ డబ్బులు సరైన పద్దతిలో లబ్ధిదారులకు పడటం లేదని, మేము అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో మహిళలతో మాటామంతి కార్యక్రమం ద్వారా మహిళలని సమస్యలు అడుగుతుంటే ప్రతి ఒక్కరూ నిత్యవసర వస్తువుల ధరలతో ఇబ్బంది పడుతున్నారనీ దీనికి తోడు జగన్ పరిపాలన నియంత పోకడలకు పోయి ఎమ్మెల్యేలను రోబోలుగా తయారు చేసి నియోజక వర్గాల అభివృద్దిని క్షీణింప చేశాడని దీనివల్ల ఏ డివిజన్, పంచాయితీలలోకి వెళ్లిన ప్రజలు తీవ్ర మౌళిక సదుపాయాల కొరతతో అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలియజేస్తూ స్థానిక డివిజన్ లో మురుగు కాలువలు, మంచినీటి సమస్య ఎక్కువగా ఉందని, సంక్షేమం, అభివృద్ధి సమపాలనలో జరగాలంటే జనసేన-టిడిపి పార్టీలకు ఓటు వేసి ప్రభుత్వ స్థాపనకు తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరమహిళలు, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పలువురిని పరామర్శించిన పితాని

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం, స్వర్గీయ తాడి తాతారావు భార్య మరియు తాడి నరసింహారావు తల్లి పొన్నమ్మ స్వర్గస్తులవడం జరిగింది. వారి పార్థివదేహానికి పూలమాల సమర్పించి నివాళులర్పించిన పితాని బాలకృష్ణ. అలాగే ముమ్మిడివరం మండలం గున్నేపల్లి గ్రామానికి చెందిన గాలిదేవర నాగలక్ష్మి ఇటీవల మృతి చెందారు వారి కుటుంబ సభ్యులను, గున్నేపల్లి గ్రామానికి చెందిన బొక్కా సుబ్బయమ్మ, ఇటీవల మృతిచెందారు వారి కుటుంబ సభ్యులను, ముమ్మిడివరం బొండాయకోడు గ్రామానికి చెందిన రమణాతి రాంబాబు ఇటీవల మరణించారు వారి కుటుంబ సభ్యులను, ఐ.పోలవరం మండలం టి.కొత్తపల్లి గ్రామానికి చెందిన ఉలిస నాగేశ్వరరావు ఇటీవల మరణించారు వారి కుటుంబ సభ్యులను, టి.కొత్తపల్లి అదవి పేట గ్రామానికి చెందిన కుందుర్తి ఆనందరావు ఇటీవల మరణించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జనసేన పార్టీ పీఏసీ సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ. వీరివెంట జక్కంశెట్టి బాలకృష్ణ (పండు), దూడల స్వామి, గాలిదేవర బుల్లి, శీలం వెంకన్న బాబు, సవరపు వెంకట్, నరాలశెట్టి రాంబాబు, గంజా యేసు, వాసంశెట్టి బాబ్జి, విత్తనాల రవితేజ, ముమ్మిడివరపు శ్రీను, ముమ్మిడివరపు శేఖర్ ఉందుర్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## టాయిలెట్స్ నిర్మాణానికి సిమెంట్ బ్యాగ్స్ అందజేసిన మయాన మహమ్మద్ అలీ ఖాన్



శతఘ్ని న్యూస్: అన్నమయ్య జిల్లా, రాయచోటి అయ్యప్ప స్వామి గుడి ఆవరణంలోని టాయిలెట్స్ నిర్మాణానికి ఆర్థిక సహాయంగా సిమెంట్ బ్యాగ్స్ అందజేసిన జనసేన పార్టీ సమన్వయకర్త మయాన మహమ్మద్ అలీ ఖాన్. అయ్యప్ప స్వామి దేవస్థానం ఆవరణంలోని టాయిలెట్స్ నిర్మాణానికి జనసేన పార్టీ సమన్వయకర్త మయాన మహమ్మద్ అలీ ఖాన్ ని ఆర్థిక సహాయం చేయమని కోరగా ఆయన వంతుగా టాయిలెట్స్ నిర్మాణానికి అయ్యే సిమెంట్ బ్యాగ్స్ అందజేశారు. ఈ సందర్బంగా మహమ్మద్ అలీ ఖాన్ మాట్లాడుతూ దైవానుగ్రహంతోనే దేవాలయ నిర్మాణంలో తనవంతు సహాయంగా అందించడం ఆనందంగా ఉందని తెలిపారు. అందరికి అయ్యప్ప స్వామి అనుగ్రహం సిద్దించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బసిరెడ్డి, ట్రెజరీ మల్లన్న, ఏపీ నెంబర్ సురేష్ నాయుడు,జనసేన పార్టీ నాయకులు ఎన్నార్ బుడ్డ నాగభూషణం, జయరాం చిన్నారి, రాజు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: బొబ్బిలి నియోజకవర్గం తెర్లాం మండలానికి నూతనంగా నియమితులైన ఎమ్మార్వో మరియు ఎంపీడీఓలను తెర్లాం జనసేన పార్టీ తరుపున మండల అధ్యక్షులు మరదాన రవి అన్నయ్య ఆధ్వర్యంలో మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలసి, సన్మానం చేయడం జరిగింది. అధికారులు స్పందిస్తూ ఏమన్నా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకొస్తే పరిష్కారం చేస్తామని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మండలం సీనియర్ నాయకులు చందక ఉమా మహేష్, అక్కివరపు ప్రసాద్, గెద్ద రమేష్, సింబు, కొరగంజి సాయి తదితరులు పాల్గొన్నారు.





## వంగవీటి రాధాకృష్ణని పరామర్శించిన బొమ్మిడి నాయకర్



శతఘ్ని న్యూస్: విజయవాడ, పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన రంగా సతీమణి రత్నకుమారి అనారోగ్యంతో ఉన్న కారణంగా వారిని మరియు వారి కుమారుడు, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణని నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్ వారి నివాసంలో కలిసి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

శుక్రవారం, 09 ఫిబ్రవరి 2024







## చెత్త పన్ను వేసిన చెత్త ప్రభుత్వాన్ని తరిమి వెయ్యడానికి మేము సిద్ధం



శతఘ్ని న్యూస్: కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ్ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో సాంబమూర్తి నగర్ రామాలయం ప్రాంతంలో 13వ వార్డు అధ్యక్షులు పాలిక శివ ఆధ్వర్యంలో చెత్త పన్ను వేసిన చెత్త ప్రభుత్వాన్ని తరిమి వెయ్యడానికి మేము సిద్ధం అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తా శశీధర్ మాట్లాడుతూ నోటికి వచ్చిన మాటలతో వాగ్దానాలు చేసి అధికారం చేపట్టిన ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీరా అధికారంలో చేసిన వచ్చాకా వాగ్దానాలను తుంగలోకి తొక్కి ప్రజా వ్యతిరేక పాలన చేసి ఆఖరికి చెత్తమీద కూడా పన్నులు వేసి ప్రజలను పీడించుకు తిని నిన్న అస్సెంబ్లీలో చంద్రబాబు నాయుడు చెపుతున్న పథకాలకు ఎక్కడినుండీ డబ్బులు తెస్తారని అడగడం చూస్తుంటే ఈ కాబోయే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన మాటల్లోనే తన ఓటమిని ఒప్పేసుకున్నాడని వ్యాఖ్యానించారు. జగన్మోహన్ రెడ్డి ముందు తను చేసిన అప్పులకి జమా పద్దులు ప్రజలకి చెప్పాలని డిమాండ్ చేసారు. ఇచ్చిన పథకాలకు అయ్యే వ్యయం కొండంత ఉంటే తెచ్చిన అప్పు అనకొండాలాగ ఉందనీ మరి అదంతా దేనికి ఖర్చు అయిపోయిందో చెప్పాలిసిన బాధ్యత జగమోహన్ రెడ్డిదే అని నొక్కి వక్కాణించారు. ప్రజలందరూ ఈ వై.సి.పి ప్రభుత్వాన్ని ఇంటికి పంపడానికి మేము సిద్ధం అని అంటూ నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమ్యుక్త కార్యదర్శి వాశిరెడ్డి శివ, జిల్లా కార్యదర్శి అట్ల సత్యన్నారాయణ, కరీముల్ల, దవులూరి శ్రీనివాస్, చొల్లంగి శ్రీను, శ్రీహరి, చొల్లంగి మహేష్, అర్జున్, కట్ట సత్యనారాయణ, శంకర్ నదం, కాజా, కుడుపూడి మణికంఠ మరియు వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఊసే లేని ఆంధ్రప్రదేశే లక్ష్యం: నేరేళ్ళ సురేష్



శతఘ్ని న్యూస్: గుంటూరు, ప్రజలిచ్చిన అధికారాన్ని అడుగడుగునా దుర్వినియోగం చేయటమే కాకుండా తన అసమర్ధ పాలనతో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి రాష్ట్రాన్ని అధోగతి పాలుచేశారని నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ మండిపడ్డారు. 12వ డివిజన్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన జనంలోకి జనసేన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. చందన బ్రదర్స్ నుంచి ప్రారంభమై మెదర బజార్ మీదుగా పెద్దపులి సందు పెద్ద మసీదు వరకు ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ వైసీపీ ఊసేలేని ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రతీఒక్కరూ కృషి చేయాలన్నారు. వైసీపీ అరాచకాలకు ముగింపు పలికే సమయం ఆసన్నమైందన్నారు. ప్రజలెవరూ అధైర్యపడవద్దని రానున్న అరవై రోజుల అనంతరం రాష్ట్రానికి మంచిరోజులు రానున్నాయన్నారు. రాష్ట్రం ఒక నియంత చేతిలో చిక్కి అల్లాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అంభేద్కర్ రాజ్యాంగం బదులు జగన్ రాజ్యాంగం రాజ్యమేలుతోందని ధ్వజమెత్తారు. జగన్ పాలనలో వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటనా స్వేచ్ఛని రాష్ట్ర ప్రజలు కోల్పోయారన్నారు. నాలుగేళ్ల పది నెలల కాలంగా సాగుతున్న వైసీపీ దాష్టీకాలను ప్రశ్నిస్తే ఎంతటివారినైనా నిర్బంధిస్తున్నారని, అరెస్ట్ లు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకి ఏదన్నా కష్టమొచ్చినా, ఎలాంటి ఆపద కలిగినా ప్రజాప్రతినిధులకు చెప్పుకుంటారన్నారు. అలాంటిది కంటికి రెప్పలా కాపాడాల్సిన నేతలే సమస్యగా మారితే ప్రజలు ఇంకెవ్వరికీ చెప్పుకోవాలన్నారు. వైసీపీ నేతలు పంచభూతాలను దోచుకుంటున్నారని మండిపడ్డారు. వైసీపీ పాలనపై ప్రజలు విసిగిపోయి ఉన్నారన్నారు. ఈ పాలన ఎప్పుడు విరగడవుతుందా అని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలతో మమేకం అవుతూ మేమున్నాం అన్న భరోసాను ప్రజలకు కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రజలిచ్చిన గొప్ప పాలనా అవకాశాన్ని దుర్వినియోగం చేసుకున్న వైసీపీ నేతలు చరిత్ర హీనులుగా మిగిలిపోనున్నారన్నారు. ప్రజల ఆశీస్సులతో టీడీపీ జనసేన ఆధ్వర్యంలో సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రావటం తథ్యమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దాసరి లక్ష్మీ దుర్గ, యర్రంశెట్టి పద్మావతి, పాకనాటి రమాదేవి, జిల్లా ఉపాధ్యక్షులు బిట్రగుంట మల్లిక, ప్రధాన కార్యదర్శి ఉప్పు రత్తయ్య, అధికార ప్రతినిధి ఆళ్ళ హరి, రెల్లి యువ నేత సోమి ఉదయ్ కుమార్, నగర కమిటీ సభ్యులు సాగర్, కోటి, రవీంద్ర, నవీన్, యడ్ల మల్లి, బాషా, కిషోర్, కిట్టు, అశోక్, శ్రీను, మల్లీశ్వరి, ఆసియా, గుండాల శ్రీను, మాధవి, ఆశా, రాధిక, అరుణ, అలివేలు, హరి సుందరి, సాంబ్రాజ్యం, కోలా పద్మావతి, నగర కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జయహో బీసీ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నా రాయల్



శతఘ్ని న్యూస్: పుంగనూరు నియోజకవర్గం, బోడేవారి పల్లి పంచాయతీ ఈడీగపల్లి గ్రామం వద్ద ఉన్న భీమినేని రెస్టారెంట్ నందు.. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు.. పెద్ద ఎత్తున జయహో బీసీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ.. బీసీలకు ఈ ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాలు వివరిస్తూ.. బీసీ కులాలకు అనేక రకాలుగా జగన్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచింది అని.. బీసీ కులాలకు ఒక్క గౌరవ ప్రదమైన పదవి కూడా ఇవ్వలేదని, కేవలం కార్పొరేషన్లు మాత్రమే మిగిలాయి అని.. ఒక్క బీసీ కార్పొరేషన్ కి కూడా ఒక్క పైసా డబ్బు విడుదల చేసింది లేదనీ.. పైగా ఉన్న డబ్బులను వేరే పథకాలకు మళ్లించారానీ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో 10% రిజర్వేషన్ తగ్గించారు.. 75 మందికి పైగా బీసీలు హత్య చేయబడ్డారు.. 2500 మంది పైన దాడులు చేశారు.. నిరుద్యోగులకు 70వేల కు పైగా బీసీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయలేదు. బీసీలకు చెందిన 14 లక్షల ఎకరాలు అసైన్డ్ భూములను కబ్జా చేశారు.. బీసీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారు.. బీసీ స్కాలర్షిప్, ఆదరణ పథకం, బీసీ కార్పొరేషన్లు నిర్వీర్యం, ఏపీ స్టడీ సర్కిల్స్ లాంటి ఎన్నో పథకాలను తీసివేశారు. తెలుగుదేశం జనసేనా ప్రభుత్వం వచ్చిన వెంటనేమళ్ళీ బీసీలకు పూర్వ వైభవం తెస్తామని తెలియజేశారు.

## నాగమాండ్లపల్లిలో మన ఊరు – మనసేన



శతఘ్ని న్యూస్: పూతలపట్టు నియోజవర్గం, ఐరాల మండలం, నాగమాండ్లపల్లి పంచాయతీ వివిఎస్ అగ్రహారంలో బుధవారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మన ఊరు మనసేన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఐరాల మండల యువ నాయకుడు వినయ్ కుమార్ రజాక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసైనికులు ప్రవీణ్, శశి, శివ, రాజకుమార్, కున్ను తదితరులు పాల్గొనడం జరిగింది.

## జనసేనానిని మర్యాదపూర్వకంగా కలిసిన మదనపల్లి జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: మంగళగిరి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను మంగళగిరిలో జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మదనపల్లి విషయాలపై చర్చించిన చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమతి దారం అనిత, జనసేన సీనియర్ నాయకులు దారం హరిప్రసాద్, ఈ కార్యక్రమంలో మదనపల్లి పట్టణ అధ్యక్షులు నాయిని జగదీష్ బాబు, నాయకులు శంకర, ధరణి, నవాజ్, శేఖర్, బహదూర్ పాల్గొన్నారు.

## మన ఓటు – మన బాధ్యత సమావేశంలో పాల్గొన్న డా. ఘంటసాల




శతఘ్ని న్యూస్: దెందులూరు: ఓటు వేయడం హక్కు గానే ఉంది కాబట్టి కొంతమంది ఓటు వేయడం లేదు కాబట్టి ఓటు వేయడం అనేది రాజ్యాంగబద్ధంగా నిర్బంధ బాధ్యతగా పెట్టి, ఓటు వేయని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. జనసేన పార్టీ పీఏసీ మెంబర్ కనకరాజు సూరి ఆధ్వర్యంలో తాడినాడ బాబు అధ్యక్షతన భీమవరంలో జరిగిన "మన ఓటు – మన భవిష్యత్తు – మన బాధ్యత" అనే పేరుతో జరిగిన సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి, దెందులూరు నియోజకవర్గం టీడీపి–జనసేన సమన్వయ బాధ్యులు డా.ఘంటసాల వెంకటలక్ష్మి.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 09 ఫిబ్రవరి 2024




## గాజు గ్లాసుతో చాయ్- చాయ్ తో చర్చ కార్యక్రమం



శతఘ్ని న్యూస్: నందిగామ నియోజకవర్గం: కంచికచర్ల మండలం కంచికచర్ల పట్టణం చెవిటికల్లు సెంటర్ అంబేద్కర్ విగ్రహం నందు నందిగామ జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి పిలుపు మేరకు కంచికచర్ల మండల అధ్యక్షులు నాయని సతీష్ ఆధ్వర్యంలో గాజు గ్లాసుతో చాయ్ చాయ్ తో చర్చ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వివిధ కార్మిక వర్గాల ప్రజలతో రమాదేవి మమేకమై వారి సమస్య లు తెలుసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం ఇల్లు కట్టిస్తానని చెప్పి మోసం చేసిందని మహిళా కార్మికులు రమాదేవి కి చెప్పుకున్నారు. అద్దెలు కట్టుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలియజేసారు. మద్యపానం నిషేధం అని చెప్పిన జగన్ తమ భర్తలకి ఆరోగ్యం పాడుచేసే మద్యాన్ని జగన్ తీసుకొచ్చి తమ జీవితాలని నాశనం చేస్తున్నాడని తెలియజేసారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎదుర్కొంటున్న లెక్కలేనన్ని సమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు. కంచికచర్ల రైతుబజార్ మార్కెట్ ని సందర్శించానని, శ్రమిస్తున్న రైతులకు జనసేన పార్టీ సింబల్ అయిన గాజు గ్లాస్ ని ప్రజల్లోకి వెళ్ళేవిధంగా గాజు గ్లాసులో చాయ్ అందించారన్నారు. పట్టణంలో ముఖ్యంగా రైతులు ఇళ్ల పట్టాలు, డ్రైనేజి, గిట్టుబాటు ధర, త్రాగునీరు పలు సమస్యలు రమాదేవి గారికి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కంబంపాటి రమాదేవి, పుప్పాల వేణుగోపాల్, కోటారు దేవేంద్ర, పెద్దినిడి హరిబాబు, జెర్రిపోతుల చంటి బాబు, నరసింహ, కూసునూరి నరసింహ, వనపర్తి పద్మారావు, మండల అధ్యక్షులు కుడుపుగంటి రాము, సురా సత్యన్నారాయణ, పురంశెట్టి నాగేంద్ర మరియు కంచికచర్ల జనసైనికులు, జనసేన నాయకులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం అనాసాగరం క్రియాశీలక సభ్యుడు పులిబండ్ల అంకమ్మరావు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు. జనసేన సభ్యత్వం ఉండటం వలన వారి కుటుంబాన్ని మంగళగిరి జనసేన కేంద్ర కార్యాలయంలో స్వయంగా తమ కారులో తీసుకోని వెళ్ళీ వారి కుటుంబ సభ్యులకు 5లక్షల ప్రమాదబీమా చెక్కును అందించిన శ్రీ పవన్ కళ్యాణ్ గారితో రమాదేవి ఆ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసానిచ్చారు.

## వైసీపీని దించడమే జనసేన ముందున్న లక్ష్యం



శతఘ్ని న్యూస్: అనంతపురం జిల్లా, నార్పల మండల కార్యకర్తల ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. మండల కన్వీనర్ గంజికుంట రామకృష్ణ అధ్యక్షతన మండలంలోని వివిధ గ్రామాల నుండి పెద్దఎత్తున జనసేన కార్యకర్తలు సమావేశానికి హాజరయ్యారు. జిల్లా ఉపాధ్యక్షుడు అంకె ఈశ్వరయ్య మాట్లాడుతూ జనసేన తెలుగు దేశం పొత్తు ఎంతో చరిత్రాత్మకమని కొనియాడారు. కష్టపడిని ప్రతి కార్యకర్తకు జనసేన పార్టీలో కచ్చితమైన గుర్తింపు ఉంటుంది అన్నారు. మండల వ్యాప్తంగా 300 పైన క్రియశీల సభ్యులున్నారని, ప్రతి ఒక్కరూ ఈ ఎన్నికల్లో కష్టపడి పని చేసి వైసీపీ దుష్టపాలన నుండి ఆంధ్రప్రదేశ్ ని విముక్తి చేసి ప్రజా పాలనని స్థాపించే విదంగా కష్టపడాలని కార్యకర్తలను కోరారు . సింగనమల సమన్మయ కర్త సాకే మురళీకృష్ణ మాట్లాడుతూ సింగణమలలో పోటీ చేయడానికి జనసేన సిద్ధంగా ఉందన్నారు. టీడీపీ జనసేన పార్టీల తరుపున ఉమ్మడి ఆభ్యర్దిని ఎన్నుకోవడంలో జనసేన కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఉమ్మడి అభ్యర్థిగా ఎవ్వరిని ప్రకటించిన గెలుపే లక్ష్యంగా పని చేయాలనీ కార్యకర్తలను కోరారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చొప్ప చంద్ర, విజయమ్మ, కృష్ణమూర్తి, శశికళ, నార్పల మండల నాయకులూ తుపాకుల భాస్కర్, పొన్నతోట రామయ్యగా, తేజ లక్ష్మి, ఎర్రి స్వామి, శ్రీకాంత్ రెడ్డి, అశ్వర్థ రెడ్డి, కేశేపల్లి జయంతి, వినోదం లోకేష్, వినోదం నారాయణ స్వామి, కుళ్లాయప్ప, పెద్దఎత్తున నార్పల మండల జనసైనికులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

## బీసీ బాలికల వసతిగృహంలో ఇన్వర్టర్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసిన అతికారి కృష్ణ




శతఘ్ని న్యూస్: రాజంపేట, సరిగా విద్యుత్ సరఫరా లేక విద్యుత్ కోతల వలన తమ చదువుకు ఇబ్బంది కలుగుతుందని రాజంపేట పట్టణంలో అమ్మాయిల బీసీ హాస్టల్లో తమ సమస్యని రాజంపేట నాయకులు బాలసాయికృష్ణకి తెలపడంతో ఆయన రాజంపేట నియోజకవర్గం జనసేన నాయకుడు అతికారి కృష్ణ దృష్టికి తీసుకెళ్లగా బీసీ బాలికల వసతి గృహంలో రూపాయల ఇన్వర్టర్ సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో నడుస్తున్నటువంటి ప్రభుత్వం కేవలం ప్రచార ఆర్భాటం తప్ప బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు పేద విద్యార్థులకు చేసింది శూన్యమని దానికి ఉదాహరణ ఈ హాస్టల్లోని వసతులని, రాబోయే జనసేన- తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వంలో విద్యార్థుల హాస్టల్ లో మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేసి విద్యార్థుల అభివృద్ధి కోసం తోడ్పడుతామని జనసేన నాయకుడు అతికారి కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట జనసేన నాయకులు కోలాటం హరికృష్ణ, నంద్యాల హరి, బండ్ల నాగరాజు, అబ్బిగారి గోపాల్, ముత్యాల చలపతి, పూల మురళి, వైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాజ శరత్ పాల్గొన్నారు.

## జనసేన వాటర్ ట్యాంకర్ ద్వారా ఉచిత త్రాగునీటి సరఫరా




శతఘ్ని న్యూస్: రాజోలు: లక్కవరం గ్రామంనకు చెందిన జనసేన పార్టీ నాయకులు శెట్టిం శ్రీనివాస్ సతీమణి శెట్టిం ప్రమీల పుట్టినరోజు సందర్భంగా గురువారం వారు అందించిన ధనసహాయంతో ట్రాక్టర్ డీజల్ మరియు డ్రైవర్ జీతం త్రాగునీరు లేక ఇబ్బందిపడుతున్న సఖీనేటిపల్లి పల్లిపాలెం మరియు సఖీనేటిపల్లి రజకపేట ప్రాంత ప్రజలకు జనసేన పార్టీ ఉచిత వాటర్ ట్యాంకర్ ద్వారా ఉచిత త్రాగునీటి సరఫరా చేయటం జరిగింది.

## హరిరామ జోగయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: పాలకొల్లు, కాపు సంక్షేమ సేన వ్యవస్థాపకులు హరిరామ జోగయ్యని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు మరియు వారి కుమారుడు రాజేంద్ర పాలకొల్లులోని కాపు సంక్షేమ సేన వ్యవస్థాపకులు హరిరామ జోగయ్యను కలిశారు. అలాగే పలు రాజకీయపరమైన విశేషాలు జనసేన పార్టీకి సంబంధించి సీట్ల కేటాయింపులు జనసేన తెలుగుదేశం పొత్తుపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు బాబి, ఆమంచి రాజేంద్ర మరియు కార్యకర్తలు జనసైనికులు పాల్గొన్నారు.

## వడమాలపేట మండలంలో జనసేన పార్టీలో చేరికలు



శతఘ్ని న్యూస్: నగరి: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వం, జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి నగరి నియోజకవర్గం, వడమాలపేట మండలంలో గురువారం మెరుపుల మహేష్ ఆధ్వర్యంలో కల్లూరు పంచాయితీ చెందిన యువ నాయకులు జనసేన పార్టీలో చేరటం జరిగింది. ఈ సందర్భంగా మహేష్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి వారు మాట్లాడుతూ.. ఈ రాష్ట్రంలో ఇప్పటికే చాలామంది జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు నచ్చి ప్రతి నిత్యం ఎక్కడో ఒక చోట వందలకొద్దీ పార్టీలో చేరడం శుభపరిణామం అని, ఈ చేరికలు చూస్తున్నట్లయితే రేపు రాబోయే ఎలక్షన్లలో పవన్ కళ్యాణ్ గారు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని, ప్రతి ఒక్కరు కూడా అహర్నిశలు కష్టపడి పార్టీని బలోపేతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముని శేఖర్ యాదవ్ అధ్యక్షతన ఉపాధ్యక్షులు శేషాద్రి మరియు కుమార్ అలాగే ప్రధాకార్యదర్శి సునిల్ జనసైనికులు తదితరులు కూడా పాల్గొన్నారు.




## ఘనంగా డా. ఉగ్ర నరసింహ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

శతఘ్ని న్యూస్: కనిగిరి నియోజకవర్గం: జనసేన పార్టీ కనిగిరి నియోజకవర్గం పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ వరికూటి నాగరాజు ఆదేశాల మేరకు గురువారం కనిగిరి మండలం, బల్లిపల్లి పంచాయతీలో బాల వెంకటాపురం గ్రామం కనిగిరి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పుట్టినరోజు వేడుకలలో పాల్గొనడం జరిగినది. ఈ వేడుకలలో జనసేన పార్టీ తరపున కనిగిరి మండల అధ్యక్షులు ఇండ్ల రమేష్, మాదాల కొండలరావు, సొంగ అమరేంద్ర, కే బాబు, కుంచె చరణ్, చెన్నకేశవులు, గూడూరు రవి, బోయల గురుస్వామి, రెడ్డి కనకయ్య, జనసైనికులు మరియు టిడిపి నాయకులు పాల్గొనడం జరిగినది.




## రంగబాబుని పరామర్శించిన బోడపాటి శివదత్

శతఘ్ని న్యూస్: పాయకరావుపేట నియోజకవర్గం: కోటవురట్ల మండలంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ కోడవురట్ల గ్రామంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు విలేకర్ రంగబాబు అబ్బాయికి ఆరోగ్యం బాగోలేదని తెలిసుకొని రంగబాబుని పరామర్శించారు. అనంతరం కోటవురట్ల మండలానికి చెందిన జనసేన పార్టీ నాయకులు మరియు జనసైనికులు వివిధ గ్రామాల నుండి విచ్చేశారు. మండల కమిటీ వేసే విధానం సరికాదని తెలియజేశాం. కోటవురట్ల మండలంలో ఉన్న నాయకులకు జనసైనికులు గాని అటువంటి సమాచారం ఇవ్వకుండా మండల అధ్యక్షుడు నియమించడం, అలాగే మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఏటువంటి సమాచారం ఇవ్వకుండా మండల కమిటీలో తనకు నచ్చిన వ్యక్తులను నియమించడం జరిగింది. ఇదే వైఖరి కంటిన్యూ అవుతే రానున్న రోజుల్లో క్షేత్రస్థాయిలో పార్టీ బలహీన పడుతుందని ఉద్దేశంతో జనసేన రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ విషయాన్ని జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారికి తెలియపరచవలసిందిగా విన్నవించుకున్నాం. ఈ కార్యక్రమంలో బాలేపల్లి ఏసుబాబు, జవ్వాది బద్రి, బత్తుల బాబురావు, శానాపతి శివజగదీష్, రంగాబాబు, కనకరాజు, రాజా రమణ, సురేష్, హరిబాబు మరియు జనసైనికులు పాల్గొన్నారు.



## గుబ్బల చంద్రరావును పరామర్శించిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం రామేశ్వరం గ్రామంలో అకాల మరణం చెందిన గుబ్బల చంద్రరావు కుటుంబ సభ్యులను జనసేన నాయకులు రాజేశ్వరరావు బొంతు, సరిళ్ళ విజయ్ ప్రసాద్, పాటబళ్ళ సూరిబాబు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది.

